# ఆపద్బాంధవుడు..

## పల్లపు వెంకటేశ్వర్లు

- మానవత్వం చాటుకున్న వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు
- నిరుపేదలకు అండగా నిలిచిన పల్లపు..
- పేద వడ్డెర కులస్థులకు 3క్వింటాల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అందజేత..
- పల్లపు వెంకటేశ్వర్లు సేవా గుణానికి పలువురి ప్రశంసలు...
- ఏ ఆపద వచ్చినా అండగా ఉండా.. అధైర్యపడకండి..
- వడ్డెర కులస్తుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా...
- వడ్డెర సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు



శామ్, జూలై26(కెరటం ప్రతినిధి)

**అసలే జోరు వాన.. ఎడతెరిపిలేకుండా గత వారం రోజుల నుంచి వర్షం పడుతోంది. దీంతో వారికి కూలి పనులు లేక తినడానికి తిండికి కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వారి పడుతున్న ఇబ్బందులను గుర్తించిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు వారికి అండగా నిలిచారు. తన సొంత ఖర్చులతో 3 క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి తన పెద్ద మనసు చాటుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్వయంగా వారి ఇండ్లకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకుని.. తాను అండగా ఉంటానని భరోసానిచ్చి నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. ఏ ఆపద వచ్చినా అండగా ఉండా.. అధైర్యపడకండని, వడ్డెర కులస్తుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని వడ్డెర సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే...**

కొత్తగూడెం నియోజకవర్గం వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకున్నాడు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా రామవరం, గాంధీ కాలనీ, పెనగడపా, బాలి కుంట, అయాన్న పాలెం, చంద్రుగొండ, బెండలపాడు, రావికంపాడు, దామరచర్ల,గ్రామాలలో ఉన్న పేద వడ్డెర కులస్తులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని వారికి బాసటగా నిలిచారు. వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు, 3 క్వింటల బియ్యం తానే స్వయంగా వారి గృహాలకు వెళ్లి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే మార్గంలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పేదలు ఏమి పనులు లేక ఇంటిలో ఉంటూ వారి జీవన శైలి చాలా దయనీయంగా మారిందన్నారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే తన బాధ్యతగా తాను స్పందించి వారికి సరుకులు, బియ్యం పంపిణీ చేశానని తెలిపారు. గతంలో కూడా చాలా మంది పేదలకు సహాయం చేయడం జరిగిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నిరుపేదల కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాయని, ఈ మేరకు వారిని ఆదుకునేలా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం పనులకు వెళితే కానీ జీవనం సాగని కుటుంబాలు చాలా ఉన్నాయని, వారిని తక్షణం ప్రభుత్వం ఆదుకొని వారికి ఒక నెలకు సరిపడు నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురుస్తున్న వర్షాలకు పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఒక రోజు పని ఉంటే రెండవ రోజు పస్తులు ఉండే పరిస్థితి ఉంది రాబోవు రోజుల్లో కూడా నిను పేదలకు,పేద వడ్డెర కులస్థులకు నాకు చేతనైన సహాయం చేస్తానని జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయల చెందర్ రావు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు తేపర్ల దుర్గారావు, బొదస్ కనక రాజు, కొంచెం వెంకటేష్, గోగుల ప్రేమ్ కుమార్, కొంచెం కుమారస్వామి, ఇడగోటి వెంకట రాములు, చెట్టి రాజు, కొంచెం కసి రాములు, సత్యం, దండుగుల పుల్లారావు, వడ్డెర కులస్థులు పాల్గొన్నారు.










## పోటెత్తుతున్న గోదావరి.. రెండో ప్రమాద హెచ్చరిక జారీ..

### లోతట్టు ప్రాంతాలు అప్రమత్తం...

బూర్గంపహాడ్, జూలై26(కెరటం ప్రతినిధి)

గత కొద్ది రోజులు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పాటు గోదావరి పైన ఎగువన ఉన్నటువంటి డ్యాంల గేట్లు ఎత్తడం తో గోదావరి నది పోటెత్తుతుంది. దీంతో నదీ పరివాహక ప్రాంతమైన బూర్గంపాడు మండలంలో పంటపొలాలు నీటమునిగి, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. బుధవారం సాయంత్రానికి గోదావరి నీటిమట్టం 47 అడుగులకు చేరుకోగా మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతధికారులు సూచించారు. డిఎస్పీ వెంకటేష్, ఎస్ఐ రాజ్ కుమార్, తహశీల్దార్ భగవాన్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు పునరావాసం కల్పించే చర్యలు చేపట్టారు.